# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## కాణిపాకం ఆలయ అర్చకుడి సస్పెన్షన్

కాణిపాకం, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీవరదరాజస్వామి ఆలయ అర్చకుడు విఆర్.రఘునందన్‌ను విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానం గోశాలకు గోవు విరాళం పేరుతో ఓ భక్తురాలి నుండి అనధికారికంగా నగదు తీసుకున్నాడనే ఆరోపణపై అర్చకుడు రఘునందన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. చిత్తూరు నగరం కట్టమంచికి చెందిన వి.కళావతి అనే మహిళ దేవస్థానం గోశాలకు గోవులను విరాళం ఇవ్వాలని వరదరాజస్వామి ఆలయంలో అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్న రఘునందన్‌ను సంప్రదించింది. దీనితో ఆవు,.దూడ విరాళానికి అయ్యే మొత్తంలో పది వేల రూపాయలను అడ్వాన్స్‌గా తీసుకున్న అర్చకుని నుండి తదుపరి ఎటువంటి సమాచారం లేకపోవడంతో బాధిత మహిళ ఆలయ అధికారులకు ఫిర్యాదు చేసింది.దీనిపై ఆలయ అధికారులు అర్చకుడికి సంజాయిషీ నోటీసు జారీ చేశారు. అయితే నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వకపోవడంతో క్రమశిక్షణా చర్యల్లో భాగంగా అర్చకుడు రఘునందన్‌ను తాత్కాలికంగా విధుల నుండి తొలగిస్తూ ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## అప్పలాయగుంటలో వైభవంగా గ్రామోత్సవం

వడమాలపేట, డిసెంబరు 6 ప్రభాతవార్త:



అప్పలాయగుంటలో అభయహస్తంతో వెలసిన ప్రసన్న వెంకటేశ్వరస్వామివారికి శనివారం ఊంజల్‌సేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊయాలలో కొలువుదీర్చిగా స్వామివారు గంటపాటు సిద్విలాసంగాఊయలలుగుతూ భక్తులకుదర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడవీధుల్లో విహరించగా భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, అర్చకులు తిప్పయాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తి కొనసాగింపు

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపు నిచ్చారు. చిత్తూరు దర్గా సర్కిల్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని శనివారం కలెక్టర్ సుమిత్ కుమార్ జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలతలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్‌పొన్నా, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, మునస్వామి, షణ్ముగం, పెద్ద సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 6 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్, తిరుపతిలో ఘనంగా వేడుకలు జరిగాయి. సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని జిల్లా కలెక్టర్, అధికార అనధికారులు పలువురు వక్తలు, వివిధ దళిత సంఘాల నేతలు, అభిమానులు కొనియాడారు. ఆయా కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు

## అనర్హులైన వారికి గోకులం షెడ్లు

### స్క్రబ్ టైఫస్ వ్యాధి కట్టడికి చర్యలు నిల్ - ఉపాధి అవినీతిపై నామమాత్ర విజిలెన్స్ విచారణ - మామిడి, టమోటా రైతులకు తీరని నష్టం - జడ్పీ సమావేశంలో ప్రతిపక్ష వైకాపాదే హవా

చిత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

క్షేత్ర స్థాయిలో ఓ వర్గం వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు మంజూరు చేసి ఏకపక్షంగా వెళ్తున్నారని జడ్పీటిసీలు, ఎంపిపిలు ధ్వజమెత్తారు. అనర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు మంజూరు చేసి అర్హులైన వారు పథకాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నప్పటికీ వారికి పథకాలు మంజూరు కావడం లేదని ఆరోపించారు. జడ్పీ సమావేశభవనంలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన శనివారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ సుమిత్‌కుమార్, తిరుపతి అర్డీఓ నరసింహులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యంలు పాల్గొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేస్తున్న గోకులం షెడ్లను ఏకపక్షంగా మంజూరు చేసి అర్హులకు అన్యాయం చేస్తున్నారని జడ్పీటిసీలు ఆరోపించారు. ట్రాక్టర్ షెడ్ల కోసం కొంతమందికి గోకులం షెడ్లు మంజూరు చేశారని నిజంగా పశువులు వున్న రైతులకు గోకులం షెడ్లు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. చౌడేపల్లి, కొత్తకోట, బంగారుపాళ్యం, నగరి మండలాల్లో అనర్హులకు గోకులం షెడ్లు మంజూరు చేశారని ఆరోపించారు. దీనిపై కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పందిస్తూ అర్హులైన ప్రతి ఒక్క రైతుకు గోకులం షెడ్లు మంజూరు చేస్తామని, ఈ మేరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాధి విజృంభిస్తోందని, ఈ వ్యాధిని కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాల్సి న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పట్టన్నట్లు వ్యవహరిస్తోందని సభ్యులు ధ్వజమెత్తారు. క్షేత్ర స్థాయిలో ఈ వ్యాధిపై ప్రజలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్ కలిగిన చిగ్గర్‌మైట్ అనే కీటకం మనుషులను కుట్టడం వల్ల దాని లాలాజలంలో వుండే ఒరియెంటియా టిసుబ్బుగముషి బ్యాక్టీరియా మనుషుల శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందన్నారు. దీనిపై డిప్యుటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 43 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అయ్యాయని, గ్రామీణ ప్రాంతాల్లోని పొలాల పరిసరాల్లో వున్న చిన్న పురుగులు కుట్టడం వల్ల ఈ వ్యాధి వస్తోందని, దీనిని ప్రారంభ స్థాయిలోనే గుర్తించి వైద్యం తీసుకుంటే ప్రమాదం వుండదని వివరించారు. అలాగే స్క్రబ్‌ట్రైపల్ వ్యాధి ఎలిసా టెస్టు ద్వారా నిర్ధారణ అవుతుందని, ప్రస్తుతం ఎలిసా టెస్టు నిర్ధారణ తిరుపతిలో మాత్రమే జరుగుతోందని, త్వరలో చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రిలో ల్యాబ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదుం, రొంపిచెర్ల మండలాల్లో ఉపాధి పథకంలో జరిగిన అవినీతిని విచారించడానికి వచ్చిన విజిలెన్స్ అధికారులు క్షేత్ర స్థాయిలో విచారించకుండానే వెనుతిరిగి వెళ్ళారని జడ్పిటిసీలు ధ్వజమెత్తారు. విజిలెన్స్ అధికారులు గెస్ట్‌హౌస్‌లో కూర్చొని ప్రక్క మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్న ఇసిలతో విచారణ చేస్తే అవినీతి ఎలా నిర్ధారిస్తారని, క్షేత్ర స్థాయికి వెళ్ళి విచారించినట్లు నిరూపించాలని జడ్పీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లాలో మామిడి, టమోటా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ సీజన్‌లో మామిడికి గిట్టుబాటు ధర లేకోవడంతో రైతులు భారీగా నష్టపోయారని, అలాగే ప్రస్తుతం టమోటా రైతు ధర లేక అల్లాడుతున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. టమోటా రైతును దళారులు దోపిడి చేస్తున్నారని, టమోటా రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జడ్పీ సిఇఓ రవికుమార్‌నాయుడు, జడ్పిటిసీలు, ఎంపిపిలు, చిత్తూరు, తిరుపతి, రాజంపేట జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

### ఎంపీ, ఎమ్మెల్యేలు గైర్హాజరు

జడ్పీ సమావేశభవనంలో శనివారం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశానికి అధికార పార్టీకి చెందిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవ్వరు హాజరు కాకపోవడంతో సమావేశంలో మొత్తం ప్రతిపక్ష వైకాపాకు చెందిన జడ్పీటిసీలు, ఎంపిపిల హవా కొనసాగింది.

## తుడ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:



తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. తుడా కార్యాలయం లో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఛైర్మన్ తుడా ఛైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, ఏం.ఏ. అండ్ యుడి ఓ.ఎస్.డి.వెంకట సుబ్బయ్య, ఆర్.డి. శ్రీనివాసులు పాల్గొని అజెండాలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో శెట్టిపల్లి టౌన్షిప్ ఏర్పాటు చేయనున్న ప్రాంతం చదును, శుభ్రం చేసేందుకు టెండర్ పిలవాలని, పెరుమాళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లోని ఏడు గ్రామాలకు గ్యాస్ ఆధారిత స్మశాన వాటిక, కర్మ క్రియల షెడ్డు, మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలపడం జరిగింది. ఉప్పరపల్లి నుండి మహిళా విశ్వవిద్యాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డుకు మరియు మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. రేణిగుంట మండలం సూరప్ప కసం వద్ద తుడా పరిధిలో ఏర్పాటు చేసిన పద్మావతినగర్ లే అవుట్ లో మౌళిక వసతుల కల్పనకు ఆమోదం తెలిపారు. తుడా ఛైర్మన్ మాట్లాడుతూ.. తుడా పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, తుడా ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ. తుడా నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో తుడా సెక్రటరి శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈ. ఈ. రవీంద్ర, సిపిఓ దేవికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కంగుంది పేరు ప్రపంచానికి తెలిసేలా కృషి

### - ప్రభుత్వ విప్, డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త




వెయ్యేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలిచే కంగుంది ప్రాంతం పేరును ప్రపంచానికి తెలిసేలా సిఎం చంద్రబాబు నాయుడు, తదేకం ఫౌండేషన్ కృషి చేస్తున్నారని ప్రభుత్వవిప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం కంగుంది గ్రామంలో తదేకం ఫౌండేషన్ అధ్వర్యంలో బౌల్డరింగ్ ఫెస్ట్ కర్టన్‌రైజర్ కార్యక్రమంను లాంఛన ంగా నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ కంచర్ల మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో పర్యాటక రంగం అభివృద్ధికి సిఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారన్నారు. తదేకం ఫౌండేషన్ వారు సైతం ఇక్కడ సుమారు 60-70లక్షల వ్యయం చేసి పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతంగా మలచేందుకు చేపట్టిన కృషిని అభినందించారు. స్థానిక యువతకు బౌల్డరింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా కంగుంది గ్రామం నుంచే హోంస్టే (ఇంటివిడిది) పాలసీకి సిఎం చంద్రబాబు సూచనలతో శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ సుమారు ఐదువేల సంవత ్సరాల చరిత్ర సైతం కంగుందిలో వెలుగు చూసిందన్నారు. ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. తదేకం ఫౌండేషన్‌గా ఏడాదిగా చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఈసందర్భంగా తదేకం ఫౌండేషన్ వారు రూపొందించిన కంగుంది చరిత్ర పుస్తకం, బౌల్డరింగ్ బ్రోచర్లు, టీషర్టులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కంగుంది దుర్గంపై యువకులు జాతీయ జెండాను ఐలవ్ కంగుంది అంటూ ఉత్సా హంగా ఎగరవేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥బిఆర్ సురేష్‌బాబు, ఆర్ ీ డ ఓ శ్రీనివాసులురాజు, కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, మున్సి పల్ ఛైర్మన్ సెల్వరాజ్, రెస్కో ఛైర్మన్ ప్రతాప్, తదేకం ఫౌండేషన్ నిర్వాహకులు మేజర్‌జనరల్ స ంజయ్, మాధవి, ప్రొఫెసర్ చొక్కలింగం, పర్యాటకశాఖ ఆర్.డి. రమణ ప్రసాద్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, సర్ప ంచ్ ధనశేఖర్, నాలుగు మండలాల నేతలు, స్థానికులు, విద్యార్థులు

## బోయకొండ పవిత్రతను దెబ్బతీయొద్దు : టిడీపి

చౌడేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండపై కొందరు పనిగట్టుకొని అసత్యాలు చెబుతున్నారని బోయకొండ కమిటీ మాజీ సభ్యుడు జంపాల శ్రీనివాసులు, తేదేపా మండల నాయకుడు జన్నే సుబ్రమణ్యంనాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో బోయకొండ గంగమ్మ ఆలయం దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. తెలుగుదేశంపార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడుగా మండలానికి వచ్చిన నాగేశ్వర్‌నాయుడు బోయకొండ ఆలయంలో అవినీతి జరుగుతోందని చేసిన ఆరోపణలు చేశారనీ, పార్టీ కార్యాలయానికి లేఖ రాయడం సమంజసం కాదన్నారు. ఏదైనా ఆయన దృష్టికి వస్తే నియోజకవర్గ బాధ్యుడు చల్లా రామచంద్రారెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలకు తెలియజేయాలన్నారు. అయితే నాగేశ్వర్‌నాయుడు సమీప బంధువు రామకృష్ణలాంటి వ్యక్తులకు అమ్మవారి సొమ్మును దోచి పెట్టాలని చూస్తే ఊరుకొనేది లేదన్నారు. ప్రశాంతంగా వున్న మండల తేదేపాలో వర్గ విభేధాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల నాయకులు, కార్యకర్తలు అధిష్టానానికి తెలియజేస్తామన్నారు. ఆయన సమీప బంధువుకు అక్రమంగా రూ. 80లక్షలను దోచి పెట్టేందుకు ఉపకమీషనర్ ఏకాంబరంకు ఫోన్‌చేసి బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పరిశీకుడిగా వచ్చిన వ్యక్తి ఇతరత్రా వ్యవహారాల్లో తెలియని అంశాల్లో కలుగజేసుకోవడం తగదన్నారు. అతనిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచు వెంకట్రమణ, మండల మాజీ ప్రచార కార్యదర్శి మునివెంకటప్ప, బోయకొండ పవన్‌కుమార్, కుమార్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## క్రమశిక్షణ పోలీసుశాఖలో ప్రతి అధికారికి ప్రాణం



తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్త:

క్రమశిక్షణ పోలీసుశాఖలో ప్రతి అధికారికి ప్రాణం వంటిదని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. పోలీస్ వృత్తి సమాజ రక్షణబాధ్యతతో కూడిన పవిత్రసేవగా భావించాలని అన్నారు. తిరుపతి జిల్లాకు కేటాయించబడిన నూతన ప్రొబేషనరీ ఎస్ఐలకు పోస్టింగ్‌లిచ్చే కార్యక్రమం శనివారం పోలీస్‌అతిధిగృహంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి, ఎస్‌బి సిఐ విక్రమ్,,ఆర్ఐ హరికృష్ణ పాల్గొన్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు ఆలకించాలన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## సంస్కృత వర్శిటీలో అంబేద్కర్ వర్ధంతి

తిరుపతి విద్య, డిసెంబర్ 6 ప్రభాతవార్త



జాతీయ సంస్కృత వర్శిటీ అంబేద్కర్ వర్ధంతి మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ సొల్సిటర్ జనరల్ ఆఫ్ ఇండియా హైకోర్టు ఆంధ్ర ప్రదేశ్ పసల పొన్నారావు విచ్చేసి విశ్వవిద్యాలయం వి.సి ప్రొ. జిఎస్సార్ కృష్ణమూర్తి, విశిష్ట అతిథి డి.విజయకుమార్ కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా పొన్నారావు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క జీవన విధానం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని, ఆయన రచించినటువంటి రాజ్యాంగం భారతదేశ ప్రగతికి దిక్సూచి అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ మార్గం అనుసరించి ముందుకు సాగాలని సూచించారు.అనంతరం విశిష్ట అతిథి డి. విజయ్ కుమార్ ప్రముఖ మ్యూజిషియన్ ఎస్ వి యు నుంచి విచ్చేసి భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని, ఆయన చేసిన కృషిని చాలా చక్కగా వివరించడం జరిగినది. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల పాల్గొని భారత రాజ్యాంగం అంబేద్కర్ భారత జాతికి ఇచ్చిన గొప్ప బహుమానమని సూచించారు.ఈ కార్యక్రమంతా సాహిత్య విభాగాధ్యాపకుల డా.సి.హెచ్ నాగరాజు అదే విధంగా అడిషనల్ కోఆర్డినేటర్గా అనువాద విభాగ అధ్యాపకులు డా.కనపాల కుమార్ వ్యవహరించి కార్యక్రమాన్ని దిగజంగా నిర్వహించారు..విభిన్న విభాగల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ క్రాంతి చైతన్య పిలుపు



తిరుపతి హెల్త్, డిసెంబర్ 6, ప్రభాతవార్త:

పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలు 2026 జనవరి 10,11వ తేదీలలో తిరుపతిలోని బైరాగపట్టేడ, గంధమనేని శివయ్య భవన్ (సిపిఐ ఆఫీస్) నందు జరుగు తాయని తెలంగాణ, ఆంధ్ర, రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ క్రాంతి చైతన్య శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. నక్సలైట్ ఉద్యమంపై ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అమలు చేసిన క్రూర నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఆందోళనలకు సంఘటిత రూపాన్నిస్తూ ప్రజాకవి, హైకోర్టు న్యాయవాది పత్తిపాటి వెంకటేశ్వర్లు కొంతమందితో గుంటూరులో డిసెంబర్ 23, 1973వ సంవత్సరంలో ఆంధ్ర పదేశ్ పౌర హక్కుల సంఘం ఆవిర్భవించిందన్నారు. ఆధిపత్య వ్యవస్థల మూలంగా అణిచివేతకు గురి అవుతున్న ప్రజల హక్కుల కోసం ప్రజల గొంతుక పౌర హక్కుల సంఘం అయిందని చెప్పారు. ఈ సమావేశంలో పౌర చైతన్య వేదిక అధ్యక్షులు రాఘవ శర్మ, హేమాద్రి జిల్లా జాయింట్ సెక్రెటరీ, నాగరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చిపై "శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్న"

చంద్రగిరి, 6 డిశంబర్ ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకృతులై తిరుచ్చి వాహనంపై అధిరోహించి తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్‌బాబు, అర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, అర్చకులు కళ్యాణ్‌సుందర్, జమేధర్ సుందర్‌వేల్, సిబ్బంది సుబ్రమణ్యం పాల్గొన్నారు.



హోంగార్డుల ఆవిర్భావ సభలో హోంగార్డుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న చిత్తూరు జిల్లాఎస్పీ తుషార్ డూడి.




## అణగారిన వర్గాల ఆత్మబంధువు డా॥ అంబేద్కర్



**కుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** దేశంలోని అణగారిన వర్గాల ఆత్మబంధువు రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శనివారం డా॥ అంబేద్కర్ వర్ధంతిని స్థానిక తెదేపా కార్యాలయం, బస్టాండ్‌లోని డా॥ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ దేశంలో దళిత, గిరిజనులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి డా॥ అంబేద్కర్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్‌సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, నేతలుడా॥వెంకటేష్, ఎల్లప్ప, జయశ ంకర్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌చే పర్యాటక అభివృద్ధి పనుల పరిశీలన

**కుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ శనివారం మండలంలోని కంగుంది పంచాయతీలోని పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను పరిశీలించారు. తదేకం ఫౌండేషన్ వారు నీటి కుంట వద్ద ఏర్పాటుచేసిన ఇనుప వంతెన, చిన్నపాటి కొలను, బౌల్డరింగ్ కోసం ఏర్పాటుచేసిన ప్రాంతం తదితరాలు పరిశీలించారు. అలాగే ఆంజనేయ గుండ్లుగా పిలిచే ప్రాంతంలో స్వామివారిని మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఆర్డ్ ఒ శ్రీనివాసులురాజు, కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా॥ రమణప్రసాద్, తదేకం ఫౌండేషన్ నిర్వాహకులు మేజర్ జనరల్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హాకింగ్స్ పాఠశాల వార్షికోత్సవం

**కుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** స్థానిక హాకింగ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షికోత్సవంను శనివారం వ్యవస్థాపకులు ఎస్‌డి హఫీజ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు వారిలో దాగున్న కళలువెలి కితీసేందుకే వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యఅతిథిగా శాస్త్రవేత్త డా॥ జయరాఘ వే ంద్రరావు, గ్లోబల్ ప్రిన్సిపల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డా॥ పల్లవి హాజరయ్యారు. అలాగే జబర్దస్త్ బృందం బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేందర్, ఫైమాలు తమ నటన, హాస్యంతో అలరించారు. కార్యక్ర మంలో హెచ్‌ఎం షబ్బీర్, డైరెక్టర్లు రఫీక్, మల్లికార్జున్, డా॥ సురేష్‌మునిరత్నం, దుర్గా ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్‌అరుణాసింగ్‌చౌహాన్, కోఆర్డినేటర్‌నదియా, ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొన్నారు .

## పార్టీ సభ్యత్వాల పెంపునకు కృషి చేయాలి



**శాంతిపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** శాంతిపురం మండలంలో భాజపా సభ్యత్వాల పెంపుకు నేతలు, కార్యకర్తలు కృషి చేయాలని కుప్పం ఇన్‌చార్జ్, రెస్కోడైరెక్టర్ తులసినాథ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాశీనాథ్‌కోరారు. శనివారం జరిగిన సమావేశంకు వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షుడు గజేంద్ర మాట్లా డుతూ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్థానిక ఎన్నికలకు సిద్ధ ం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నేతలు వెంకటేష్, మంజునాథ్, పార్థసారథి, రమేష్‌కుమార , మహిళా అధ్యక్షురాలు అర ్చన పాల్గొన్నారు.



## వాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులు

**శాంతిపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేద్కర్ వర్ధంతిని మండలంలోని పలుచోట్ల నిర్వహించారు. తెదేపా కార్యాలయం, మండల సచివాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి నేతలు పూజలుచేశారు. కార్య క్రమంలో టిడిపి మండల అధ్య క్షుడు ఉదయ్‌కుమార్, కార్మిక బోర్డు సభ్యుడు విశ్వనాథనాయుడు, సర్పంచ్‌జనార్దనరెడ్డి, నేతలు రమేష్, రాజు, కందస్వామి, రాజేంద్ర, రాజారెడ్డి, బాలమురుగన్, బాలకృష్ణనాయుడు, కుమార్ పాల్గొన్నారు.

**వి.కోట :** డా॥ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా డా॥ అంబేద్కర్ చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయఉద్యోగులుపూజ చేసిఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ చంద్రశేఖర్, ఎపిఒ రవికుమార్ పాల్గొన్నారు.

**రామకుప్పం :** మండలంలో వాడవాడలా డా॥ అంబేద్కర్ 69వ వర్ధంతిని నిర్వహించారు. రామకుప్పంలో అఖిల పక్ష నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూజలు చేశారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, పత్ర నారాయణ, వెంకటరమణ, ఆంజనేయరెడ్డి, ఆనందరెడ్డి, కామరాజు నాయక్, నరసింహులు, సీతాపతి, రామూర్తి, కృష్ణానాయక్, రామకృష్ణప్ప, సలాంసాబ్, నందారెడ్డి, విశ్వనాథ్, రఫీ, జయశంకర్, రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలి



**రామకుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** పిఎం సూర్యఘర్ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు సోలార్ ప్యానళ్ల ఏర్పాటుపనులు మండలంలో వేగవంతం చేయాలని జడ్పీటిసి నితిన్‌రెడ్డి కోరారు. చిత్తూరులో జరిగిన జడ్పీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువ ప్రాంతంలో ప్రధాన రోడ్డు గు ంతలమయంగా మారిందని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్‌సుమిత్‌కుమార్‌కు తెలియజేశారు. దీంతో కలెక్టర్ స్పందించి రోడ్డు మరమ్మత్తులకై అధికారులను ఆదేశించారు.



## అంబేద్కర్ నిరంతర చైతన్య దీప్తి

**పుంగనూరు డిసెంబర్ 6 ప్రభాతవార్త** భారతదేశ అభ్యున్నతికి కృషిచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిత్య చైతన్య దీప్తి అని ఏవిపి నాయకుడు జీ ఆర్ విజయ్ శంకర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఏబీవీపీ విద్యార్థులు శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సీనియర్ నాయకుడు విజయ శంకర్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన దూరదృష్టి నాయకుడని అన్నారు. అనంతరం ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు నివాళులర్పించారు.

## యర్రావారిపాలెంలో గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం ఏర్పాటు

**యర్రావారిపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** యర్రావారిపాలెంలో తిరుపతి జిల్లా గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘం మండల కమిటీను ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు ధనాసి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి డి. నాగ రాజమ్మ లు తెలిపారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామీణ కళాకారుల అభివృద్ధి సంఘంను ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే యర్రావారి పాలెం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. మండల అధ్యక్షులుగా పులిచెర్ల ఉషారాణి, ఉపాధ్యక్షులుగా పిల్లిల్ల రెడ్డెప్ప, ప్రధాన కార్యదర్శి కాలువ పల్లి ఉమా మహేష్, కోశాధికారిగా కాల్వపల్లి గణేష్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం తహసీల్దార్ వాసు దేవకుమార్‌కు గ్రామీణ కళాకారుల అభివృద్ధికి సహకరించాలనివినతిపత్రంసమర్పించడంజరిగిందన్నారు. అనంతరంతహసీల్దార్‌కుఘనంగా సన్మానించారు.

## ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

***సదుం, డిసెంబర్ 6 ప్రభాత వార్త*** మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అమ్మగారి పల్లి గ్రామపంచాయతీ, గుండ్లూరు వారి పల్లి దళిత వాడ లో బహుజన నాయకుడు, మల్లేపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సదుం లోని అంబేద్కర్ భవన్ వద్ద మాజీ ఎంపీపీ వెంకట స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూజలు చేసి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, నివాళు లర్పించారు కార్యక్రమంలో దళిత బహుజన నాయుకులు మంద సీతాపతి, సర్పంచ్ ఉషారాణి, పాల రమణ, తాటిగుంటపాలెం ఉపసర్పంచ్ రామచంద్ర య్య, పుట్టా వారిపల్లి రమేష్, సుబ్రహ్మణ్యం, రాజేంద్ర ప్రసాద్, మురళి, ఆంజి, రెడ్డి రాణి, ముని రాణి, యల్లమ్మ లక్ష్మీ దేవి, మల్లెల గిరిబాబు, ముని రామయ్య, అరుణమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సృజనాత్మకత జోడించి.. సాంకేతికతతో బోధించి

తొట్టంబేడు డిసెంబర్ 6 ప్రభాతవార్త

విద్యార్థుల్లో పుస్తకాల మోతకు స్వస్తి చెప్పి ఆటపాటల విద్యతో చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ లో ఉపాధ్యాయులు కయ్యూరు. బాలసుబ్రమణ్యం అన్నారు. మొదటి శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా ఆయన విద్యార్థులకు వివిధ రకాల కృత్యాలతో ఆనందంగా పాల్గొన్నారు. బాలు రాసిన నీతి కథలు, బాల గేయాలు యూట్యూబ్ ద్వారా ప్రదర్శన చేసారు. ఆట, పాటలతో అభినయాలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. పిల్లలకు దీనిపై అవగాహన కల్పించారు.

## విద్యార్థుల సమన్వయంతోనే విద్యాభివృద్ధి సాధ్యం..

### ఇలగనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బుట్టా సుబ్రమణ్యం నాయుడు



తొట్టంబేడు డిసెంబర్ 6 ప్రభాత వార్త

పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరించినప్పుడే విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని ఇలగనూరు గ్రామపంచాయతీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి



**పూతలపట్టు, డిసెంబర్ 6, ప్రభాతవార్త** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూతలపట్టు సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో ఆఫీసర్ అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈరోజు చాలా బాధాకరమైనటువంటి రోజుగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని మా యొక్క ఘన నివాళిని అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ జీవి సత్య నారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా రంగంపేట క్రాస్ సమీపాన జడ్పిటిసి దేవిక, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవరత్నం, ఏపిఎం సింగన్న, టీచర్ గిరి జైపాల్, న్యాయవాది రాజేందర్, ఉమాపతి, తిమిరెడ్డిపల్లి రామ్మూర్తి, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12న కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ధర్నా



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లోని ఐసిడిఎస్ పిడి కార్యాలయంలో పిడి వెంకటేశ్వరీని కలిసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో వున్న సమయంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి హామీ ఇచ్చిన ప్రస్తుత కూటమి ప్రభుత్వ పెద్దలు ఆలస్యంగా మినీ అంగన్‌వాడీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా చేశారని, ఇందులో మరో 1,800 మంది మిగిలిపోయారని వారిని సైతం మెయిన్ వర్కర్లుగా చేయాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరీనికలిసి వినతిపత్రం ఇచ్చిన నాయకుల్లో పి.నాగరాజు, ప్రేమ, సుభాషిణి తదితరులు వున్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘనంగా వైకాపా నివాళి



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** అంబేద్కర్ 69వ వర్ధంతి పురస్కరించుకుని శనివారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానం దరెడ్డి బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడు తూ భారత రాజ్యాంగంను రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు వైకాపా నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



గుడిపాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని గుడిపాల పిహెచ్‌సి సిహెచ్‌ఓ బాల సూర్యనారాయణ పిలుపు నిచ్చారు. వెప్పాలమానుచేను గ్రామంలో శనివారం సిహెచ్‌ఓ బాలసూర్యనారాయణ ఆధ్వర్యంలో ప్రజలకు స్క్రబ్‌టైఫస్ జ్వరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని పిలుపునిచ్చారు. పిహెచ్‌సి సిబ్బంది గిరిజ, చంద్రశేఖర్, బుజ్జమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలను కలిసిన సెల్వం



**గుడిపాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలాను గుడిపాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు సెల్వం శనివారం విజయవాడలోని ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తల నుండి నాయకుల వరకు పక్కాగా కృషి చేయాలని ఆమె సెల్వంను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటిష్టం చేయడానికి తీసుకుంటున్న చర్యలను ఆమెను సెల్వం వివరించారు.

## మామిడి చెట్లు నరికివేతపై కేసు నమోదు

**గుడిపాల, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మసముద్రం గ్రామానికి చెందిన రైతు రాజాకి చెందిన మూడు సంవత్సరాల వయస్సు కల్గిన 60 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసిన ఘటనపై గుడిపాల పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. ఈ మేరకు రైతు రాజా భార్య మాధవి పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి తమకు చెందిన 60 మామిడి చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికివేసి తమకు తీవ్ర నష్టం కల్గించారని ఈ విషయంపై విచారించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళి



**చిత్తూరుహెల్త్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ వర్ధంతి పురస్కరించుకుని శనివారం జడ్పీ కార్యాలయ ఆవరణలో జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జడ్పీ సిఇఒ రవికుమార్‌నాయుడులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వాతంత్ర్యానంతరం దేశానికి దిశా నిర్దేశం చేయడానికి రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. రాజ్యాంగంలో అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో వుంచుకుని రచించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కార్యాలయ ఏఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో యుఎన్ తరహా దౌత్య సదస్సు



**చిత్తూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** అపోలో యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన 'ది అపోలో గ్లోబల్ డిప్లొమసీ మీట్-2025' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐక్యరాజ్యసమితి సమావేశాలను తలపించే విధంగా నిర్వహించిన ఈ దౌత్య సదస్సులో విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా హాజరై అత్యున్నత స్థాయి దౌత్య ప్రతిభను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల ఉపన్యాసాలు, వాదోప వాదాలు, డిప్లొమెటిక్ స్పందనలు సభకు హాజరైన వారిని కట్టిపడవేశాయి. హ్యూమన్ రైట్స్ డేను పురస్కరించుకుని అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఈ కార్యక్రమంను చేపట్టింది. ఈ కార్యక్రమంలో దౌత్యవేత్తలుగా ప్రతిభ చాటిన విద్యార్థులను రిజిస్ట్రార్ డాక్టర్ పోతురాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు డాక్టర్ డి.జగదీశన్, డాక్టర్ రామయ్య ఇటుమల్ల, అపోలో మోడల్ యునైటెడ్ నేషన్స్ క్లబ్ ఫ్యాకల్టీ కో-అర్డినేటర్ డాక్టర్ సుధా పైపూరు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## దిగువ మోదలపల్లిలో యువకుడు అదృశ్యం



**తవణంపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:** తరచు ఫోను చూస్తుండటంతో తండ్రి మందలించగా కుమారుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని దిగువ మోద లపల్లి ఎస్టీ వాడలో జరిగింది. స్థానిక పోలీసు కథనం మేరకు దిగువమోదలపల్లికి చెందిన పి.రేవతి, పి.హనుమంతు దంపతుల కుమారుడు పి.ప్రశాంత్(17) బంగారుపాళ్యం ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్నాడు. ఇతను తరచు సెల్‌ఫోన్ ఎక్కువ సమయం చూస్తుండటంతో తండ్రి హనుమంతు మందలించాడు. దీంతో ఈ నెల 3వ తేదీ కళాశాలకు వెళ్ళి వస్తానని ఇంటి నుండి వెళ్ళి ఇప్పటి వరకు తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్ళు, చుట్టు ప్రక్కల అతని ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో శనివారం పోలీస్ స్టేషన్‌లో తల్లి రేవతి ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. యువకుడి అదృశ్యం కేసు నమోదు చేసిన్నట్లు వెల్లడించారు.

## క్రీడలతో మానసికోల్లాసం సాధ్యం

### - బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥ బిసి నాగరాజ్



**కుప్పం, డిసెంబర్ 6 ప్రభాతవార్త** క్రీడలతో మానసికోల్లాసం సాధ్యమవుతుందని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డా॥ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పంఇంజనీరి ంగ్ కాలేజ్‌లో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో సెకం డియర్ ఇంటర్, పాలిటెక్నిక్ ఫైనలియర్ విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ (ఇగ్నిటో 2025)కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు, జట్లకు వివిధ పోటీలకు సంబంధించి 1.50లక్షల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్‌డా॥ సునీల్‌రాజ్, సెక్రటరీసాగర్‌రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్‌ప్రిన్సిపాల్ భాస్కరన్, కోఆర్డినేటర్ డా॥ శరవణ, పిడి సతీష్, హెచ్‌ఒడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అమ్మపాళెంలో అంబేద్కర్ వర్ధంతి



శ్రీకాళహస్తిరూరల్, డిసెంబర్ 6ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ సారధ్యంలో డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కింతల కృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతు ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలనకోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెంచయ్యనాయుడు వివరించారు. కార్యక్రమాల్లో సింగిల్ విండో అధ్యక్షుడు బత్తిరెడ్డి అ మ్మపాళెం ఇన్‌చార్జి రాఘవరెడ్డి, రామచంద్రయ్య, గోపాల్‌కృష్ణ, దొరైరాజ్, సుభాషిని, లోకనాధ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సంప్రదాయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వండి : ఎవో

తొట్టంబేడు, డిసెంబర్ 6 ప్రభాతవార్తఛమారుతున్న కాలానుగుణంగా వ్యవసాయంలో మార్పులు చేర్పులు రావాలని నేడు రైతులు సంప్రదాయ వ్యవసాయానికి స్వస్తి చెప్పి అత్యధికంగా ఎరువుల వాడకానికి ప్రాధాన్యత ఇవ్వటం తగదని వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి సూచించారు. శ్రీకాళహస్తి డివిజన్ జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో శనివారం భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతికి, తొట్టంబేడు మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## అంబేద్కర్ చిరస్మరణీయుడు



**గంగాధర నెల్లూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త:** అంబేద్కర్ చిరస్మరణీయుడని మండల పార్టీ అధ్యక్షుడు స్వామిదాస్ అన్నారు. శనివారం కూటమి పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రా హానికి గజమాల వేసి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లు అమలవుతుండడంతో బడుగు బలహీన వర్గాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఎన్నో ఉన్నత పదవులు అధిష్టించారని, దీని కారణం అంబేద్కర్ రాజ్యాంగమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మురళి పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు నాయకులు మోహన్ నాయుడు శ్రీధర్ యాదవ్ హరీష్ యాదవ్ మునిరాజులు యాదవ్ హేమాద్రిరెడ్డి బాబు నాయుడు యాగం రెడ్డి ప్రభాకర్ నాయుడు అల్లి బాబు అన్నాదొరైలతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### - సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు



**కల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు. అందరూ కృషి చేయాలని పులిచెర్ల సింగల్ విండో అధ్యక్షులు లెక్కల ధనంజయ నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం కల్లూరు, పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, అధికారులు, టిడిపి నాయకులు, రెవిన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది, కల్లూరు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ శకుంతలమ్మ కన్నుమూత

**కల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త** పులిచెర్ల మండలం రెడ్డివారి పల్లి మాజీ సర్పంచ్, మాజీ వైస్ ఎంపీపీ చెంచు రెడ్డి మాతృమూర్తి శకుంతలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వైసీపీ రాష్ట్ర నాయకులు వల్లివేడు పృథ్వీరెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి, సర్పంచ్ నటరాజ కోదండయ్య, చక్రవర్తి రెడ్డి, మునికృష్ణ, వైసిపి నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు శకుంతలమ్మ భౌతికయానికి నివాళులర్పించి, చెంచు రెడ్డిని పరామర్శించారు.

## ఘనంగా డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**యర్రావారిపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని మండల టీడీపీ యువత అధ్యక్షుడు బొమ్మల జగదీష్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యర్రావారిపాలెం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాల సుబ్రమణ్య స్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి గ్రానైట్ బండలకు అయ్యే ఖర్చులను తాను విరాళంగా అందజేస్తానని ప్రకటించారు. అలాగే యర్రావారి పాలెం మాజీ సర్పంచ్ దేవి ప్రజలకు సౌకర్యార్థకంగా కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. దళిత సంఘం నాయకులు శంకరయ్య విగ్రహానికి ఏర్పాటు చేయాల్సిన స్టెప్స్‌కు కొంత ఖర్చు భరిస్తామని అన్నారు. అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణానికి తహసీల్దార్ వాసుదేవ కుమార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాల సుబ్రమణ్య స్వామి, టీడీపీ మండల అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథ్, రాష్ట్ర రజక సంఘం డైరెక్టర్ అన్నాసముద్రం మధు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, సీనియర్ నాయకులు విశ్వనాథరెడ్డి, దళిత సంఘం నాయకులు శంకరయ్య, ప్రజా సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీడిత గుండెల్లో ఆరని జ్యోతి అంబేద్కర్



**చౌడేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త** పీడిత జాతి గుండెల్లో ఆరని జ్యోతి అంబేద్కర్ అని పలువురన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బ్యాంకు రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల వసతిగృహం, దళిత సంఘాలచే అంబేద్కర్ భవనంలో చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షుడు బ్యాంకు రెడ్డెప్ప, బస్టాండు శేఖర్, కృష్ణమూర్తి, డాక్టర్ మహేష్, కూరపర్తి శ్రీనివాసులు, కొత్తపల్లి మణి, రెడ్డిప్రసాద్, పొదలపల్లి రమణ, ఉత్తరాది హరిప్రసాద్, వాసు, వేణుగోపాల్, గుట్ట రెడ్డి, నక్కా సురేష్, పెద్దన్న, ఎమ్మార్పీఎస్ గోవిందయ్య, పాల్గొన్నారు.

## దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలి : కేశవరెడ్డి



**చౌడేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త** దివ్యాంగ విద్యార్థులు మనోధైర్యంతో ముందుకు వెళ్ళాలని ఎం ఇఒలు కేశవరెడ్డి, తిరుమలమ్మలన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని స్థానిక భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ పిల్లలు చదువుపై శ్రద్ధ వహించి సామాజికంగా ఎదగాలన్నారు. ప్రభుత్వం కల్పించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులందించారు. ప్రధానోపాధ్యాయులు నాగరత్నమ్మ, జగన్మోహన్‌రెడ్డి, ఐఇడిఎస్ఎస్ ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, భవిత ఉపాధ్యాయులు రామ్మోహన్, నరేష్, రోజా, వసంత, జ్యోతి, లావణ్య, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సత్యగంగమ్మ గుడి ఆదాయం రూ.1.81 లక్షలు



**పలమనేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** పలమనేరు పట్టణంలోని చర్చి వీధిలో గల సత్య గంగమ్మగుడి హుండీ లెక్కింపులో రూ.1.81,042లు ఆదాయం లభించినట్లు శుక్రవారం ఇఒ కమలాకర్ తెలిపారు. 4 నెలలకు గానూ హుండీ ద్వారా భక్తులు సమర్పించిన కానుకలతోపాటుడబ్బులెక్కించారు. మదనపల్లె దేవాదాయశాఖఇన్‌స్పెక్టర్‌శశికుమార్‌పర్యవేక్షణలోఈలెక్కింపు జరిగింది. దేవస్థానం సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పలమనేరులో ఘనంగా బాలల మహోత్సవం

### హాజరైన ఎమ్మెల్యే అమరనాథరెడ్డి




**పలమనేరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త:** విద్యార్థులో విజ్ఞానం, వికాసం, క్రమశిక్షణ తెలివి, దేశభక్తిని పెంపొందించడానికే బాలల మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఓఎల్‌ఎల్ పాఠశాలలో జరిగిన ఈ ఉత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలమనేరులో దాదాపు 3 వేల మంది పిల్లలు కళాకారులుగా వున్నారంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు. ఒక భరతనాట్యంలోనే దాదాపు 125 మందిని తీర్చిదిద్దడం సంతోష దాయకమని తెలిపారు. విద్యార్థుల్లో సమయస్ఫూర్తి, పట్టుదల, దేశభక్తి, తెలివితేటలు, పెంపొందించడానికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ బాలల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్‌వి బాలాజీ, తెలుగు సాహిత్య సమితి అధ్యక్షుడు తులసినాథంనాయుడు, పెద్దపంజాణి ఎంపిడిఒ, రచయితల సంఘం ఆధ్యక్షుడుపలమనేరుబాలాజీ, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు.

## హిందూమతం చైతన్యానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రతీక

**కల్లూరు, డిసెంబర్ 6, ప్రభాతవార్త** హిందూమతం చైతన్యానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రతీక అని స్వయం సేవక్ సంఘ్ పరిరక్షకులు అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో శనివారం హిందూ సమ్మేళనం కోసం ముందస్తు యోజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌ఎస్‌ఎస్ బలోపేతం, హిందూ మతం చైతన్యం, దేశ ఐక్యత తదితరు వాటి గురించి సమగ్రంగా చర్చించారు. అనంతరం కొత్తపేట, మంగళంపేటలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్ద ఎత్తున హిందూ పరిరక్షకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి




పుత్తూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 6వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్‌బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్వేటినగరం రోడ్డు కూడలిలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా, నిర్దేశం చేసిన అంబేద్కర్ చిరస్మరణీయుడన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదనరాజు, ధనపాల్, భాస్కర్, నాగరత్నమ్మ, పోతుగుంట కృష్ణమూర్తి, శివ పాల్గొన్నారు.

## హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

**- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**



నాయుడుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: భారతదేశంలో సామాన్యులు అందరికీ సమానంగా ఓటు హక్కు కల్పించిన మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. నాయుడుపేట పట్టణంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎఎంసి కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి:**

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిలారి గోపి, ఎఎంసి అధికారులు, డైరెక్టర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటయ్య మృతికి నివాళి

నాయుడుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీ నివాసి చేవూరు వెంకటయ్య (68) మృతి పట్ల రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు నివాళి అర్పించారు. వెంకటయ్య మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటయ్య అకాల మృతి పట్ల ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు, ఉద్యోగ సంఘం నాయకులు మాసారం గోపాల్, చేవూరు చెంగయ్య తదితరులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు జానకి రామయ్య, ఎలక్ట్రికల్ డిఇ చేవూరు శ్రీనివాసులు, గోవిందు వాసు, కంటేపల్లి సుబ్రహ్మణ్యం, రాజేష్, నక్కినబోయిన నాగరాజు, తిలక్ మోతి, చేవూరు జై శ్రీనివాస్‌బాబు, మాముడూరు మనోహర్, సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



సూళ్లూరుపేట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలూరు గ్రామంలో వృద్ధులకు శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. గత వారంరోజులుగా కురిసిన భారీ వర్షాలకు చలి తీవ్రత ఉండటంతో జనసేన పార్టీ నాయకులు శంకు సురేష్ సహకారంతో 300 మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జమీర్, కె.కృష్ణారెడ్డి, వేటూరి రవి, షేక్ మాబాషా, ఆవుల రమణ, హరిబాబు, కోటి, ఆవుల దాస్, హరి, ప్రవీణ్, పద్మజ, సుజాతలు పాల్గొన్నారు.

## విద్య ద్వారా అంబేద్కర్ కలలు సాకారం

**- ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ వెంకటకృష్ణయ్య**

కోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: కోటలోని కారు స్టాండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ వెంకటకృష్ణయ్య తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఆర్‌వి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.3 వేలు, వెయ్యి రూపాయలు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను చంద్రబాబు నిలబెట్టుకోవాలి



కోట, డిసెంబర్ 6 ప్రభాతవార్త: 2024 ఎన్నికల సమయంలో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గూడూరు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వైసీపీ సిఇసి సభ్యులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. శనివారం కోట మండలం అల్లంపాడు గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 కంటే ముందు పాదయాత్రలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం చేస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. ఆ మేరకు జిల్లాలను 13 నుంచి 26కు పెంచారని గుర్తు చేశారు. ఆయన వెంట వైసీపీ పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దేవరాల రాంబాబు, చిల్లకూరు వేణురెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమానికి ఎమ్మెల్యే



దొరవారిసత్రం, డిసెంబర్ 6 ప్రభాతవార్త: మండలంలోని ఎంపీడీ కార్యాలయంలో శనివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలోని గ్రామాల నుండి ప్రజలు అధికారులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎమ్మెల్యేకు పలు విన్నతులు అర్జీల రూపంలో విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ప్రజా దర్బార్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ మండలంలో రోడ్లు ఇల్లు ఇంటి స్థలాలు కరెంట్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అర్జీ రూపంలో అందినట్లు తెలిపారు. అందిన ప్రతి అర్జీ పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ కాకుండా ఏ సమస్య ఉన్న నేను అందుబాటులోనే ఉంటానని ఎమ్మెల్యే విజయ శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ఎమ్మార్వో శైలు కుమారి, మండల ఎంపీపీ దువ్వూరు గోపాల్ రెడ్డి, ఎంపీడీవో గోవర్ధన్, టిడిపి మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వాడవాడలో అంబేద్కర్ వర్ధంతి

పెళ్లకూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: రాజ్యాంగ సృష్టికర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పెళ్లకూరు మండలంలోని అంబేద్కర్ విగ్రహాలు ఉన్న పెళ్లకూరు, చెంబేడు, కానూరు గ్రామాలలో పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ వర్ధంతి కార్యక్రమాల్లో అంబేద్కర్ అభ్యుదయ వాదులు సంక్రాంతి వెంకటేశ్వర్లు, విజయ్ మల్లం, నెలబల్లి తిరుపాలు, యాగాని జాకబ్, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ పరికరాలు పంపిణీ



పెళ్లకూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ప్రభుత్వం రైతు సోదరులకు సబ్సిడీలో 12000 రూపాయలు విలువ కలిగిన పవర్ స్ప్రే పరికరాలను తొమ్మిది వేల రూపాయలకే రైతులకి అందించింది. సుమారు 40 పవర్ స్ప్రే పరికరాలను మండలంలోని పాదువు కార్యాలయంలో తహసిల్దార్ సిహెచ్ హరికృష్ణ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెదెపా అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ మా ఈ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ వారికి అన్ని విధాలా తోడ్పాటును కల్పిస్తూ రైతును రాజుగా చేయడంలో ముందుంటుందని అన్నారు.

## హెల్మెట్ ధారణ మీ జీవితానికి రక్షణ : ఎస్సై



పెళ్లకూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి మీ వాహనాలను నడపాలని అలా కాదని మద్యం సేవించి, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపినట్లుయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం నాడు తాళ్వాయిపాడు వద్ద ఉన్న అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ద్విచక్ర వాహన తనిఖీని చేపట్టారు. హెల్మెట్లు లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలను గురించి అవగాహన కల్పించారు.

## అంబేద్కర్ రాజ్యాంగంతోనే మేలు జరిగింది

వెంకటగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త: అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే అన్ని వర్గాల వారికి మేలు జరుగుతోందని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. మున్సిపల్ రంగంలో మేం పని చేస్తున్నామంటే అది భారత రాజ్యాంగం చట్టం ముఖ్యంగా పని గంటలు 8 గంటలుగా నిర్ణయించబడ్డ విధానం, మహిళలకు సమానత్వపు హక్కులను ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈశ్వరయ్య, కందప్ప, వేణు మురళి చంద్రశేఖర్, రంగ సుబ్బరాయుడు, సుధాకర్, రాజశేఖర్, నాగేశ్వరరావు, నరేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 13వ తేదీ లోక్ అదాలత్ : జూనియర్ సివిల్ జడ్జి



వెంకటగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ఈనెల 13వ తేదీ జరిగే లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జ విష్ణువర్మ తెలిపారు. వెంకటగిరి కోర్టులో సిఐలు, ఎస్సైలు, ఎక్సైజ్ పోలీసులు, న్యాయవాదులతో జడ్జి సమావేశం నిర్వహించారు. వెంకటగిరి వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను అధిక సంఖ్యలో రాజి చేయించాలని సూచించారు. ఎక్సైజ్ కేసులు కూడా రాజీ చేయించాలని కోరారు. ఈ సమావేశంలో లోకదారత్ సభ్యులు సుంకర రాజేష్, సిఐ ఏవి రమణ, ఎస్సైలు ఏడుకొండలు, రాజేష్, కామినేని గోపి తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ

వెంకటగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సిఐ ఏవి రమణ తెలిపారు. ద్విచక్ర వాహనదారులతో సిఐ సమావేశం నిర్వహించారు. వాహనాలు నలిపేవారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని చెప్పారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## రిఫ్రిజిరేటర్ల మెకానిజంలో శిక్షణ : ఎంపీడీవో

వెంకటగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు ఏసి, ప్రజల రిపేర్ పై యూనియన్ బ్యాంక్ వారు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి తెలిపారు. 31 రోజులు పాటు శిక్షణ ఇస్తారు అని చెప్పారు. శిక్షణకు పోదలచినవారు 9494951289, 7989680587 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు.

## ఈనెల 14 నుంచి విద్యార్థులకు పోటీలు

వెంకటగిరి, డిసెంబర్ 6 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో 9 10వ తరగతుల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ పై పలు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ ఆవశ్యకతపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎస్సైగా నిఖిల్ బాబు బాధ్యతలు



వాకాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: మండల సబ్ ఇన్స్పెక్టర్‌గా ఆర్. నిఖిల్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. మండలంలోని శాంతి యుతగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రభుత్వ నిబంధన ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. క్రైమ్ పై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. ఇక్కడ పని చేసిన సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు విఆర్‌కు బదిలీ అయ్యారు.

## రేషన్ షాపులను తనిఖీ చేసిన తహసిల్దార్



వాకాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: మండలంలోని కల్లూరు కొత్తపాలెం, ముట్టెంబాక గ్రామంలోని శనివారం మండల తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ రేషన్ షాపులపై ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలు మేరకు రేషన్ షాపులపై తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. షాపులు వద్ద రేషన్ కొలతలను క్షుణంగా పరిశీలించారు, రేషన్ మిషన్‌ను అప్డేట్ పూర్తిస్థాయిలో వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో అరుణ, రేషన్ దుకాణదారులు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



వాకాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ సముదాయ భవనంలో మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి చిత్రపటానికిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, మండల ప్రజా పరిషత్ పరిపాలన అధికారి సి.శ్రీనివాసులు పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

వాకాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరిగింది. శనివారం మండల కేంద్రమైన వాకాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు, మాజీ ఏఎంసి చైర్పర్సన్ పాపారెడ్డి మనోజ్ కుమార్‌రెడ్డి, టిడిపి నాయకుడు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, కేవి సీ ప్రెసిడెంట్, టిడిపి సీనియర్ నాయకుడు దినకర బాబు, నెల్లూరు సుధాకర్ రెడ్డి పలువురు నాయకులు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండలంలోని వాడవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

## అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

తడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శనివారం తడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు, ఎంపీడీవో శేఖర్ నాయక్, ఏపీవో నాగరాజు, సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు

తడ, డిసెంబర్ 6 ప్రభాతవార్త: పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా 100 రోజుల స్టడీ అవర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారి2 మల్లికార్జునరావు తెలియజేశారు. ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని అధిక ఉత్తీర్ణత సాధించాలని మల్లికార్జునరావు కోరారు.

## మెరుగైన వైద్యం అందించండి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

వాకాడు, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్ వైద్య అధికారులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలి రెడ్డిపాలెం ఆసుపత్రిలోనే కాన్పులు చేయాలని డిఎంహెచ్వో ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అందుబాటులో నర్సులు వైద్య సిబ్బంది ఉండాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ తులసీదాస్, సీనియర్ ఫార్మసీ అధికారి కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హామీలను నెరవేర్చండి

**- వైసీపీ మైనార్టీ నాయకుల డిమాండ్**



గూడూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : పట్టణంలోని దర్గా వీధిలో వున్న వైసీపీ మైనార్టీ కార్యాలయం నందు శనివారం ఉదయం మైనార్టీ సమస్యలపై చర్చించారు. అనంతరం నూతనంగా మైనార్టీ విభాగంలో రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడిన షేక్ చాన్ బాషాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ కోసం అహర్నిశ్యం కష్టపడే తత్వమని పార్టీ ఆవిర్భావం నుండి నాతో కలసి ఎన్నో కార్యక్రమాలు ఎన్నో పోరాటాలు చేసారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చాలా నిరాశ నిస్పృహలతో వున్నారని ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చిన చంద్రబాబు ఆ హామీలను అర కోర గానే అమలు చేస్తున్నారని పూర్తిగా హామీలను అమలు చేసిన పాపాన పోలేదని ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ మహిళలకు యాభై సంవత్సరాలకే పెన్షన్ అందజేస్తానని హామీ ఇచ్చి పద్దెనిమిది నెలలు గడుస్తున్నా ఆ హామీ అమలు కాలేదని వాపోయారు. తనను ఎంతో ప్రేమభిమానాలతో నన్ను ఆహ్వానించి సత్కరించిన సీనియర్ నాయాకులు రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్ భాయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, చాన్ బాషా, యస్దాని, అబ్దుల్లాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దయవలన నేను ఎమ్మెల్యే అయ్యాను

**- ఎమ్మెల్యే సునీల్ కుమార్**



గూడూరు, డిసెంబర్ 6 ప్రభాతవార్త : అంబేద్కర్ దయ వలనే తాను ఎమ్మెల్యే అయ్యారని ఎమ్మెల్యే డా. పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాటర్ ట్యాంక్ వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలితంగానే మున్సిపల్ చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్యే కాగలిగానని ఎమ్మెల్యే అయిన తర్వాత ఎంతోమంది పేదలకి సహాయం చేసే అవకాశం కూడా వారి వల్లే నాకు వచ్చిందని వారి ఆశయాలతో ముందుకు వెళ్తానని అన్ని వర్గాలకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ, టీచర్ ప్రతాప్, లాయర్ వసంత్, పాలేటి విజయ్, రవి, మోహన్, బొడ్డు కృష్ణయ్య, రమణయ్య, మనపాటి శ్రీను, భూతాటి, తూపిలి శ్రీను, పసల వెంకటేశ్వర్లు, చిరంజీవి, సాయి, పర్వతాల బ్రదర్స్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ క్రాంతి చైతన్య పిలుపు**



తిరుపతి హెల్త్, డిసెంబర్ 6 ప్రభాతవార్త: పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభలు 2026 జనవరి 10,11వ తేదీలలో తిరుపతి లోని బైరాగపట్టెడ, గంధమనేని శివయ్య భవన్ (సిపిఐ ఆఫీస్) నందు జరుగుతాయని తెలంగాణ, ఆంధ్ర, రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ క్రాంతి చైతన్య శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. నక్సలైట్ ఉద్యమంపై ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు అమలు చేసిన క్రూర నిర్బంధానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ఆందోళనలకు సంఘటిత రూపాన్నిస్తూ ప్రజాకవి, హైకోర్టు న్యాయవాది పత్తిపాటి వెంకటేశ్వర్లు కొంతమంది తో గుంటూరులో డిసెంబర్ 23, 1973వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం ఆవిర్భవించిందన్నారు. దేశంలోని వనరుల్ని కార్పోరేట్ కంపెనీలకు ధారా దత్తం చేయడంలో అందరికన్నా ముందున్న మోడీ సర్కార్ అందుకు అడ్డంగా ఉన్న మావోయిస్టు పార్టీని తుది ముట్టించాలనే సంకల్పంతో ఆపరేషన్ మావోయిస్టు పార్టీ నాయకుల్ని కార్యకర్తలని ఎన్కౌంటర్లతో కాల్చి చంపుతున్నదన్నారు. తెలుగు రాష్ట్రాల కన్వీనర్ క్రాంతి చైతన్య, పౌర చైతన్య వేదిక అధ్యక్షులు రాఘవ శర్మ, హేమాద్రి జిల్లా జాయింట్ సెక్రెటరీ, నాగరాజు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు-కామాలూరు బస్సు సర్వీసు ప్రారంభం



తవణంపల్లె, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం చిత్తూరు వన్ డిపో అధికారులు నూతనంగా ఏర్పాటు చేసిన చిత్తూరు-కామాలూరు బస్సు సర్వీసును పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ శనివారం ప్రారంభించారు. గతంలో వున్న చిత్తూరు-కామాలూరు బస్సు సర్వీసును ఆర్టీసి అధికారులు రద్దు చేయడంతో కామాలూరు పరిసర ప్రాంతాలకు చెందిన ప్రయాణీకులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు స్థానిక ఎమ్మెల్యేకలికిరి మురళీమోహన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బస్సు పునరుద్ధరణకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టడంతో శనివారం ఎమ్మెల్యే మురళీమోహన్ బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తవణంపల్లి, ఐరాల మండల టీడీపీ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, హరిబాబు నాయుడు, పారిశ్రామికవేత్త రఘురామ చౌదరి, బంగారుపాళ్యం ఏఎంసీ చైర్మన్ భాస్కర్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి ప్రవీణ్, కో కన్వీనర్ కంప్యూటర్ శివ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గాంధీ, చిత్తూరు వన్ డిపో మేనేజర్ కృష్ణిమూర్తి, సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డి, నాయకులు పూర్ణచంద్రారెడ్డి, గోపియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కాణిపాకం ఆలయ పాలకమండలి ఆత్మీయ అభినందన సభ



కాణిపాకం, డిసెంబర్ 6 ప్రభాతవార్త: ఇటీవల కొలువుదీరిన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం నూతన పాలకమండలి ఆత్మీయ అభినందన సభ ఆదివారం కాణిపాకం దేవస్థానంలో పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు పాలకమండలి ఛైర్మన్ వి.మణినాయుడు అలియాస్ సురేంద్రబాబు తెలిపారు. శనివారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు 17 మంది సభ్యులతో కూడిన నూతన పాలకమండలి గత నెల 26న దేవస్థానంలో నిరాడంబరంగా పదవీ ప్రమాణ స్వీకారం చేసినట్లు తెలిపారు. ఈమేరకు ఆదివారం దేవస్థానం ప్రాంగణంలో నూతన పాలకమండలి ఆత్మీయ అభినందన సభనను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగే ఈకార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే జిల్లాలోని ఎంపి, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని మణినాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థుల పారిశ్రామిక సందర్శన




పుత్తూరు, డిసెంబరు 6 ప్రభాతవార్త : పారిశ్రామిక రంగం పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకునేందుకు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కామర్స్ విద్యార్థులు శనివారం శివకుమార్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. తరగతి గదిలో పొందిన సిద్ధాంతిక జ్ఞానం వాస్తవ ప్రపంచంలో అమలు జరిగే తీరును విద్యార్థులు అర్థం చేసుకోవాలని కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.తిరుమలయ్య అన్నారు. ఈ పర్యటన వల్ల ఆహార భద్రత, పరిశుభ్రత, నాణ్యత నియంత్రణ చర్యలు తదితర అంశాలను విద్యార్థులు ప్రాక్టికల్‌గా తెలుసుకుంటారన్నారు. పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థులకు విలువైన అభ్యాస అనుభవం కలుగుతుందన్నారు. అలాగే విద్యార్థులు పరిశ్రమ యాజమాన్యంతో ముఖాముఖి కార్యక్రమం వల్ల పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలను అధిగమించడానికి అవలంభిస్తున్న పరిష్కారాలను విద్యార్థులు గ్రహించారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ కె.శ్రీనివాసులు, నాగరాజు తదితర కామర్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మల జాతరకు ఎంఎల్ఏకు ఆహ్వానం



శ్రీకాళహస్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో నిర్వహించే ప్రతిష్టాత్మక ఏడుగంగమ్మల జాతరకు కమిటి సభ్యులు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డిని ఆహ్వానించారు. రాష్ట్రంలో మరే ప్రాంతంలోనూ లేని విధంగా ఇక్కడ ఏడు చోట్ల అమ్మవార్లను ప్రతిష్టించి సంబరాలు నిర్వహించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో జాతర కమిటిని ఏర్పాటు చేసారు. ఈ కమిటి జాతరకు ఎంఎల్ఏను ఆహ్వానించారు. ఈ మేరకు పెండ్లిమండపం గంగమ్మ కమిటికి చెందిన అధ్యక్షులు కాసరం రమేష్, సభ్యులు ఎంఎల్ఏను కలసి స్వాగతించారు. ఈ కార్యక్రమాల్లో కోరా రాజేష్, జజాల మురళి, బాబునాయుడు, బద్రి, శరవణ, తుమ్మా బాలు ఉన్నారు.

## గోవిందనామస్మరణతో ఉట్టిపడిన భక్తిభావం



తిరుపతి, డిసెంబర్ 6 ప్రభాతవార్త: తిరుపతినగరంలో ప్రతి శనివారం వేకువజామున నిర్వహిస్తున్న నగరసంకీర్తన నగరవాసుల్లో, యాత్రికుల్లో భక్తిభావం చాటుతోంది. ప్రతి శనివారం ఉదయం నగరం భజనలు, గోవింద నామస్మరణలతో మర్మోగుతోంది. శనివారం వేకువజామున రాయలసీమ రంగస్థలి కళాకారులు చేపట్టిన నగరసంకీర్తన గోవిందరాజ స్వామి ఆలయ మాఢవీధులు, పురవీధుల్లో భక్తిని చాటిచెప్పింది. రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు తొండడమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండె చెంగారెడ్డి, వాసుదేవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మునినాధరెడ్డి, భాస్కరాచారి, మునిరత్న మాచారి,, మధు, బ్రహ్మానందం, పద్మావతి, సిద్దమ్మ, జయమ్మ, అరుణ, పార్వతి, రెడ్డిబాబు, కల్పన, ధనలక్ష్మి, తదితరులు తిరునామం ధరించి భజనలు చేసుకుంటూ భక్తితో పురవీధుల్లో కదిలారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## భద్రత నియమాలను పాటించాలి : ఎస్ఐ



గూడూరు రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త : వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసే సమయంలో ఇంటివద్ద కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తారని గుర్తుంచుకుని ముందుకు సాగాలని రూరల్ ఎస్సై తిరుపతయ్య అన్నారు. తిరుపతి జిల్లా ఎస్పి వారి ఉత్తర్వులు అనుసరించి, డీఎస్పీ గీతా కుమారి ఆదేశాలు గూడూరు రూరల్ సీఐ సూచనల మేరకు రూరల్ ఎస్సై తిరుపతయ్య గూడూరు జాతీయ రహదారి వద్ద వాహనాలు తనిఖీని నిర్వహించారు. ఇందులో భాగంగానే హెల్మెట్ ధరించని వాహనదారులకి జరిమానాలు రూపంలోనే శిరస్త్రాణం వారే కొనుక్కొని, అక్కడే తలకి ధరించేలా చేసారు. వాహన పార్కింగ్ ప్రదేశం, ఇతర సమాచార సూచిక బోర్డులను అనుసరించి సురక్షితంగా వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **VENATI SUDHIR BABU** (Old name), S/o **VENATI SUDHAKAR REDDY,** R/at D.No.8-166/A, Desurivari Kandriga, Kandluru, K.V.B Puram (M), Tirupati Dist. A.P-517 643. Have changed my name to **VENATI SUDHEER BABU,** S/o **VENATI SUDHAKAR REDDY** (New Name). Henceforth, I shall be known as **VENATI SUDHEER BABU** (New Name).

**పబ్లిక్ నోటీసు**

నేను పి.ఆర్.రూప్‌కుమార్, సన్నాఫ్ పి.రాజప్ప, వయస్సు 40సంవత్సరాలు, సంగనపల్లి గ్రామం, గుడుపల్లి, మండలం, చిత్తూరు జిల్లా నివాసి అయిన నేను 15-10-2025తేదీన పి.టి. జనార్ధన్‌గారితో క్రింది షెడ్యూల్ ఆస్తికి సంబంధించి అగ్రిమెంట్ ఆఫ్ సేల్ చేసుకున్నాను. క్రింది ఆస్తిపై ఎవరైనా హక్కు, క్లెయిమ్, లిటిగేషన్, ఎన్‌క ంబరెన్స్ మొదలైనవి ఉంటే, ఈ ప్రకటన తేదీ నుంచి 7 రోజుల్లోపు నాకు తెలియజేయాలి. లేకపోతే ఆస్తి అడ్డంకులు లేనిదనంగా భావించి కొనుగోలు కొనసాగించ బడుతుంది.

సర్వే నెం 34/2B-0.0533సెంట్లు (తూర్పు నుంచి పడమర 155 అడుగులు ఉత్తరం నుంచి దక్షిణం 15 అడుగులు మొత్తం 2325 చదరపు అడుగులు)

సర్వే నెం 34/4 --- 96 సెంట్లు
సర్వే నెం 69/1 --- 1.26 ( 1 ఎకరా 26సెంట్లు)

మొత్తం ఎకరాలు 2.22.053

**పి.ఆర్. రూప్‌కుమార్**
**ఫోన్ నెం: 9902643639**